# నేటి పత్రిక ప్రజా వార్త

తెలుగు వారపత్రిక

# NETI PATRIKA PRAJA VARTHA

Telugu Weekly

సంపుటి: 01 | సంచిక : 02 | తేదీ : 16-23 మే 2021 | విజయవాడ | సంపాదకులు : కొండూరి శ్రీనివాసరావు | పేజీలు : 4 | వెల : రూ. 5.00

VOLUME: 01 | ISSUE: 02 | DATE :16-23 MAY 2021 | VIJAYAWADA | EDITOR:KONDURI SRINIVASARAO | PAGES: 4 | PRICE : RS. 5.00


## సీబీసీఐడీ స్పెషల్ కోర్టుకు ఎంపీ రఘురామ



అమరావతి నేటి పత్రిక ప్రజా వార్త :, ఎంపీ రఘురామకృష్ణరాజును అధికారులు సీబీసీఐడీ స్పెషల్ కోర్టులో హాజరుపర్చారు. సీఐడీ పోలీసులు ఆరో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ ముందు రఘురామను హాజరుపర్చారు. సీఐడీ న్యాయమూర్తి ముందు ఏ1గా ఆయన్ని ప్రవేశపెట్టారు. రిమాండ్ రిపోర్ట్‌ను న్యాయమూర్తికి అందజేశారు. ఈ ఉదయం రఘురామ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. రఘురామ అరెస్ట్ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. బెయిల్ కావాలంటే కింది కోర్టును ఆశ్రయించాలని తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ కేసులో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. అదే సమయంలో రఘురామకృష్ణరాజుతో పాటు %ఎ5,ా్దీచీ%లపై కూడా సీఐడీ కేసులు నమోదు చేసింది. %ూ%1గా రఘురామకృష్ణరాజు, లపై కేసులు ఫైల్ చేసింది.

## షెడ్యూల్ ప్రకారమే టెన్త్ పరీక్షలు: మంత్రి సురేష్

### -జూన్ 7 నుంచి టెన్త్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు



ప్రకాశం,నేటి పత్రిక ప్రజా వార్త : జూన్ 7 నుంచి టెన్త్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కరోనా కట్టడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్యంతో పాటు విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించాలన్నదే తమ ఉద్దేశమని మంత్రి అన్నారు. ప్రస్తుతం షెడ్యూల్ ప్రకారమే టెన్త్ పరీక్షలకు విద్యార్థులు ప్రిపేర్ అవ్వాలని సూచించారు. రాబోయే రోజుల్లో కరోనా పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని మంత్రి సురేష్ తెలిపారు.

## ఆక్సిజన్ వినియోగం పూర్తి స్థాయిలో పర్యవేక్షణ



విజయవాడ, నేటి పత్రిక ప్రజా వార్త :: కృష్ణా జిల్లాలో ఆక్సిజన్ వినియోగంపై నిశితంగా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) తెలిపారు.శనివారం జాయింట్ కలెక్టర్ కార్యాలయం లోని ఆక్సిజన్ వార్ రూమ్ ను కలెక్టర్, జేసి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పేర్ని వెంకట్రా మయ్య మాట్లాడుతూ, జిల్లాలో నే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఆక్సిజన్ కొరత లేకుండా జిల్లా కలెక్టర్ లు పోటీ తత్వం తో పనిచేస్తున్నారు. ప్రతి ఒక్కరూ మిగిలిన జిల్లాలో అమలు చేస్తున్న ఉత్తమ కార్యచరణ ప్రణాళికలను తమ జిల్లాలో అమలు చేసస్తూ, కోవిడ్ ను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నారన్నారు. కోవిడ్ స్ట్రైయిన్ వల్ల ఎక్కువ మంది ఆక్సిజన్ కోసం ఆందోళన పడుతుంటే, వాటిని తొలగించె దిశలో ఆక్సిజన్ బెడ్స్ పెద్ద ఎత్తున అందుబాటులో కి తీసుకు రాగలిగా మన్నారు. ఆక్సిజన్ కొరత, వృధా కాకుండా అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తు, రోగులకు అవగాహనా కల్పించడం చేస్తున్నామని తెలిపారు. సగటున రోజుకు ఎంత ఆక్సిజన్ అవసరం ఉంటుంతుంది అనే వాటిపై అంచనాలు వేసుకుని, సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానం చేస్తున్నా మని తెలిపారు. ప్రతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు, వారిలో ఆక్సిజన్ అందిస్తున్న వివరాలు ఆధారంగా ఆక్సిజన్ వాడకంపై ఆడిట్ చేస్తున్నారని మంత్రి పేర్ని నాని తెలిపారు. ఎక్కడ స్థాయి కి మించి ఎక్కువ వినియోగించారో తెలుసుకుని, అక్కడ సిబ్బంది తో పాటు చికిత్స పొందుతూన్న వారికి అవగాహన



కల్పించడం జరిగింద్న్నారు. ఇప్పుడు ఆక్సిజన్ వినియోగంలో లీకులు, వృధా కాకుండా చెయ్యడం జరిగింది. ఇంకా ఎక్కడైనా లోపాలు ఉంటే ఆయా ఆసుపత్రులకు హెచ్చరికలు చేసేందుకు ఒక టీం అటువంటి వారికి తెలుపుతూ నియంత్రణ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అనంతరం ఆక్సీజన్ వార్ రూమ్ రవాణా, రూట్ ట్రాకింగ్, ఆసుపత్రిలో ఆక్సీజన్ నిల్వలు, లిక్విడ్ ఆక్సిజన్, ఫిల్లింగ్ పాయింట్స్, ఆసుపత్రి లకు అవసరం అయ్యే ఆక్సిజన్ వివరాలు, వంటి ప్రతి ఒక్క అంశం కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలెక్టర్ ఇంతియాజ్ వివరించారు.మంత్రి పేర్ని నాని తో పాటు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కొడాలి వెంకటేశ్వర రావు (నాని),

## మంత్రి పేర్ని నాని చొరవతో డివిస్ లెబొరేటరీస్ వితరణ



విజయవాడ,నేటి పత్రిక ప్రజా వార్త : : కృష్ణా జిల్లా వాస్తవ్యులు దివి మురళీ కృష్ణ ప్రసాద్, తమ సంస్థ తరపున సామాజిక బాధ్యతగా సుమారు రూ.65 లక్షల విలువ చేసే 200 ఆక్సిజన్ సీలిండర్స్ అందించారని కలెక్టర్ ఏ ఎండి ఇంతియాజ్ తెలిపారు.శనివారం దివిస్ సంస్థ ద్వారా జిల్లాకు అందించిన ఆక్సిజన్ సీలిండర్స్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నకు చేరాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ ఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) వారి ప్రత్యక్ష భాగస్వామ్యం వలన జిల్లాకు 200 ఆక్సిజన్ సీలిండర్స్ రావడం జరిగిందన్నారు.వీటిలో 100 విజయవాడలో ని కొత్త ప్రభుత్వ ఆస్పత్రికి, మరో వంద మచిలీపట్నం జిల్లా ఆసుపత్రి కి కేటాయింపు చెయ్యడం జరిగిందన్నారు. కోవిడ్ నేపథ్యంలో ప్రజలకు భరోసా కల్పించే దిశగా ఆక్సిజన్ సీలిండర్స్ కొరతను నివారించేందుకు ముంబయి నుంచి దివిస్ సంస్థ వీటిని కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క సంస్థ సొంతలాభం కొంత మానుకుని తోటివారికి సహాయ పడవోయి అనే గురజాడ వారి మాటలు స్ఫూర్తి తెచ్చుకోవాలని కోరారు.జిల్లా కోవిడ్ నోడల్ అధికారి, జాయింట్ కలెక్టర్ డెవలప్మెంట్ ఎల్ శివ శంకర్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ జి. ప్రవీణ్ రాజ్, రెవెన్యూ శాఖ కు చెందిన మురళి, దివిస్ ప్రతినిధి పరశురామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి సీఎం జగన్ లేఖ



అమరావతి, నేటి పత్రిక ప్రజా వార్త : రాష్ట్రానికి ఆక్సిజన్ సరఫరా పెంచాలని కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోమారు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. జామ్ నగర్ నుంచి ఆక్సిజన్ సరఫరా చేస్తున్నందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రానికి గతంలో కంటే ఇప్పుడు ఆక్సిజన్ సరఫరా పెంచినందుకు, 7 కంటైనర్లు ఇచ్చినందుకు కృతజ్ఞతలను తెలిపారు. రాష్ట్రంలో ఐసీయూ, ఆక్సిజన్ బెడ్స్ 30 వేలకు పెంచామని, రోజూ 910 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ సరఫరా అవసరం ఉందని పేర్కొన్నారు. విశాఖ ఆర్ఐఎన్ఎల్ నుంచి కేటాయించిన 170 మెట్రిక్ టన్నులకు బదులు 100 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ మాత్రమే వస్తోందని తెలిపారు. తమిళనాడు, కర్ణాటక నుంచి రాష్ట్రానికి కేటాయించిన మేర ఆక్సిజన్ రావడం లేదని సీఎం గుర్తుచేశారు.దీంతో రాయలసీమలోని ఆస్పత్రుల్లో ఆక్సిజన్ సరఫరాకు ఇబ్బంది కలుగుతోందని సీఎం జగన్ పేర్కొన్నారు. జామ్ నగర్ నుంచి పంపిన 80 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ మరో రెండు రోజులు రాయలసీమలో ఉపయోగపడుతుందనే విషయాన్ని లేఖలో తెలిపారు. ఒరిస్సా నుంచి రాష్ట్రానికి కేటాయించిన ఆక్సిజన్ తెచ్చుకునేందుకు పూర్తిగా కృషి చేస్తున్నామని సీఎం జగన్ లేఖలో వివరించారు. రాయలసీమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జామ్ నగర్ నుంచి ప్రతి రోజూ 80 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ పంపాలని విన్నవించారు. రాష్ట్రానికి కావాల్సిన 910 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ డిమాండ్‌ను అందుకునేందుకు అధికారులకు ఆదేశాలివ్వాలని సీఎం వైఎస్ జగన్ లేఖలో కోరారు.

## రఘురామకృష్ణరాజుకు ఏపీ హైకోర్టులో చుక్కెదురు



అమరావతినేటి పత్రిక ప్రజా వార్త : ఎంపీ రఘురామకృష్ణరాజుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. రఘురామ అరెస్ట్ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. బెయిల్ కావాలంటే కింది కోర్టును ఆశ్రయించాలని తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ కేసులో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది.కాగా, పథకం ప్రకారం ప్రభుత్వాన్ని, ప్రభుత్వ పదవుల్లో ఉన్న వారిని కించపరిచే చర్యలకు పాల్పడుతూ సామాజిక వర్గాల మధ్య ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్న నరసాపురం ఎంపీ కనుమూరు రఘురామకృష్ణరాజును ఏపీ సీఐడీ శుక్రవారం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయనపై ఎఫ్ఐఆర్ 12/2021 నమోదు చేశారు. 1గా రఘురామకృష్ణరాజు, %2గా టీవీ5, 3గా ఏబీఎన్ ఛానల్‌ను సీఐడీ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. సీఐడీ డీఐజీ ఎంక్వైరీ రిపోర్టు ఆధారంగా ఈ కేసు నమోదు చేశారు. రఘురామపై అభియోగాలను సీఐడీ ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచింది. అదేవిధంగా ప్రభుత్వంపై విద్వేషాలను రెచ్చగొట్టేలా రఘురామ వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొంది.

## కుటుంబ వ్యవస్థను కాపాడుకుందాం!



న్యూఢిల్లీ,:ఎంతో ప్రాశస్త్యం..... తరతరాల చరిత్ర కలిగిన మన కుటుంబ వ్యవస్థను కాపాడుకు నేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలంటూ భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు.అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం సందర్భంగా భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పదనాన్ని నాయుడు ట్విట్టర్ వేదికగా పిలుపునిచ్చారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మన సమాజానికి, మన సాంఘిక భద్రత కు మూలాధారం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. పిల్లలకు కుటుంబంలోని పెద్దల తో అనుబంధం, వారి అనుభవాల సారం ఎంతో అవసరం అన్నారు. పెద్దలకు కూడా పిల్లలతో సమయం గడపడం వల్ల మానసికోల్లాసం లభిస్తుందని, విలువలతో కూడిన ఈ వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలనివెంకయ్య నాయుడు ఆకాంక్షించారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోదరుడు అశిమ్ బెనర్జీ కోవిడ్ బారిన పడి పరమపదించడం పట్ల వెంకయ్య నాయుడు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ఆసుపత్రుల్లో కోవిడ్ మార్గదర్శకాలు మేరకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు



విజయవాడ, నేటి పత్రిక ప్రజా వార్త :కృష్ణా జిల్లా లో అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ కి కేటాయించిన బెడ్ల వివరాలు ప్రముఖంగా ప్రదర్శించాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, రవాణా శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) స్పష్టం చేశారు.స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం పౌర సరఫరా ల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(నాని) , గన్నవరం శాసన సభ్యులు వల్లభనేని వంశీ లు కలెక్టర్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని, జిల్లాలో అన్ని ఆసుపత్రుల్లో కోవిడ్ మార్గదర్శకాలు మేరకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవా లని సూచించారు. ఇప్పటికే కొన్ని ఆసుపత్రుల్లో నిబంధనలు మేరకు కోవిడ్ భాదితులకు వైద్య సేవలు అందించేందుకు నిరాకరిస్తున్నారనే ఫిర్యాదు లు వస్తున్నాయన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిం చాలని, అన్ని ప్రవేటు ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధి లోకి తీసుకుని రావాల్సి ఉంది. అయితే కొన్ని ప్రవేటు ఆసుపత్రుల్లో నిబంధనలు పాటించ కుండా ఇబ్బందులు గురిచేస్తున్న ఘటనలు పట్ల తీవ్రంగా వ్యవరించా లన్నారు. ఆరోగ్యశ్రీ తో వైద్య సేవలు అందిస్తూ డబ్బులు వసూలు కి కొన్ని ఆసుపత్రి యాజమాన్యాలు తీరు ఉంటోందన్న ఫిర్యాదులు పై మంత్రి అధికారులను వివరాలు అడిగారు. ఎప్పటికప్పుడు జిల్లాకు కావాల్సిన వ్యాక్సినేషన్ పై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఏ ఎండి ఇంతియాజ్ మాట్లాడు తూ, ఆరోగ్యశ్రీ ఆసుపత్రి సేవలకు సంబంధించిన అనుమ తులు, తదితర అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) కి ప్రత్యేక అధికారాలు ఉన్నాయన్నారు. జిల్లా స్థాయిలో ఆరోగ్యశ్రీ విభాగానికి అదనపు సిఈఓ అధికారాలను జేసీ కి ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలో అవకతవకలకు పాల్పడిన నాలుగు ఆస్పత్రులపై చర్యల్లో భాగంగా అపరాధ రుసుము, అనుమతులు రద్దు వంటి చర్యలు తీసుకున్నారని వివరించారు.ఈ సమావేశంలో మంత్రి కొడాలి నాని, శాసన సభ్యులు వల్లభనేని వంశీ, జేసి ఎల్. శివశంకర్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



అమరావతి, నేటి పత్రిక ప్రజా వార్త :: కరోనాతో మృతి చెందిన వారి పిల్లలకు అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన ప్రతి చిన్నారి పేరున రూ.10 లక్షల చొప్పున ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. రాష్ట్రంలో విధించిన కర్ఫ్యూ సత్ఫలితాలిస్తోందని, కొన్ని జిల్లాల్లో కరోనా కేసులు తగ్గుముఖం పట్టడమే దీనికి నిదర్శమని తెలిపారు. రాబోయే రెండు మూడు రోజుల్లో రోజుకు 50 వేల మందికి టెలీ మెడిసిన్ కాల్ సెంటర్ ద్వారా వైద్య సేవలందిం చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన 24 గంటల్లో 73,749 కరోనా టెస్టులు నిర్వహించగా, 18,561 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని, 109 మంది మృతి చెందారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,421 ఐసీయూ బెడ్లు, ఉండగా, వాటిలో 6,058 రోగులతో నిండి ఉన్నాయన్నారు. ఆక్సిజన్ బెడ్లు 23,393 ఉండగా, 22,960 బెడ్లు రోగులతో నిండి ఉన్నాయన్నారు. గడిచిన 24 గంటల్లో 4,551 మంది డిశ్చార్జి కాగా, 6,884 మంది కరోనాతో పలు ఆసుపత్రుల్లో చేరారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కొవిడ్ కేర్ సెంటర్లలో 17,340 మంది వైద్య సేవలు పొందుతు న్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాసుపత్రులకు 22,882 రెమిడెసివిర్ ఇంజక్షన్లు అందజేశా మన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు 19,746 ఇంజక్షన్లు సరఫరా చేశామన్నారు. గడిచిన 24 గంటల్లో 600 టన్నుల ఆక్సిజన్ ను రాష్ట్ర అవసరాలకు వినియోగించామన్నారు. ఆక్సిజన్ వృథా నివారణకు నేవీ బృందాలు చేసిన కృషిని అభినందిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. పాజిటివ్ వచ్చిన కేసులకు వెంటనే ఎస్ఎంఎస్ లు అందిస్తున్నామన్నారు. నెగిటివ్, పాజిటివ్ రిపోర్టులను తక్షణమే అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కరోనా ఫలితాలనను త్వరగా అందించడానికి వార్డు, గ్రామ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను వినియోగిం చుకుంటున్నామన్నారు. కొవిడ్ కేర్ సెంటర్లలో ప్రస్తుతం 17,400 బెడ్లు ఉన్నాయని, వారాంతానికి 20 వేలు దాటుతాయని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా 34 సెంటర్లలో శుక్రవారం, శనివారాల్లో మరిన్ని బెడ్లు రానున్నాయన్నారు.

50 వేల మందికిపైగా టెలీ సేవలు అందించే దిశగా చర్యలు...

రాష్ట్ర వ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 104 కాల్ సెంటర్ కు 12,926 ఫోన్లు రాగా, వివిధ సమాచారాల కోసం 5,351 కాల్స్ వచ్చాయన్నారు. టెస్టులకు 2,790, అడ్మిషన్లకు 2,590, టెస్టు రిజల్ట్ కు 1,720 ఫోన్లు వచ్చాయన్నారు. టెలీ మెడిసిన్ కాల్ సెంటర్ ద్వారా 3991 మంది వైద్యులు హోం ఐసోలేషన్లో ఉన్న24,375వేల మందికిపైగా కరోనా బాధితులకు ఫోన్ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారన్నారు. ముఖ్యంగా హోం ఐసోలేషన్లలో ఉన్నవారిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు, రోజుకు 9 వేల నుంచి 24 వేల వరకూ ఫోన్ కాల్స్ చేసే సంఖ్య పెరిగిందన్నారు. రాబోయే రెండు మూడు రోజుల్లో టెలీ మెడిసిన్ కాల్ సెంటర్ ద్వారా రోజుకు 50 వేల మందికి ఫోన్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొత్తంగా చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా పాజిటివ్ కేసులు 2,10,436 ఉండగా, 38,492 మంది ఆసుపత్రుల్లో, 17, 417 మంది కొవడ్ కేర్ సెంటర్లలో, 1,54,527 మంది హోం ఐసోలేషన్లో వైద్యం సేవలు పొందుతున్నారన్నారు.

కర్ఫ్యూతో కేసులు తగ్గుముఖం...

కరోనా కేసుల పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విధించిన కర్ఫ్యూను ఈ నెలాఖరు వరకూ పెంచుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారన్నారు. కరోనా నియంత్రణకు విధించిన కర్ఫ్యూ సత్ఫలితాలు ఇస్తోందన్నారు. కొన్ని జిల్లాల్లో కేసులు తక్కువ సంఖ్యలో నమోదయ్యారన్నారు. ఈనెల 31వ తేదీ వరకూ కర్ఫ్యూ పెంచుతూ తీసుకున్న నిర్ణయం వల్ల కేసులు మరింత తగ్గుముఖం పట్టడం ఖాయమన్నారు.

అనాథ పిల్లలకు అండగా...

కరోనా కారణంగా మృతిచెందిన వారి పిల్లలకు అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు మృతి చెంది అనాథలుగా మారిన చిన్నారుల పేరున రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షలను ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఫిక్స్ డ్ డిపాజిట్ మీద వచ్చే వడ్డీని అనాథ పిల్లలకు 25 ఏళ్లు వచ్చే వరకూ అందజేయనున్నామన్నారు. ఆ తరవాత ఫిక్స్ డ్ డిపాజిట్ ను వారి అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు నేడో రేపో ఉత్వర్లు జారీచేయనున్నామన్నారు.

ఆరోగ్య శ్రీ కింద బ్లాక్ ఫంగస్ చిక్సితలు...

రాష్ట్రంలో 9 బ్లాక్ ఫంగస్ కేసులు నమోదయ్యాయని ఆయన తెలిపారు. బ్లాక్ ఫంగస్ చికిత్సను ఆరోగ్యశ్రీ పథకం తీసుకొస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతి టీచింగ్ ఆసుపత్రుల్లో బ్లాక్ ఫంగస్ వైద్య సేవలు అందిచేలా ఏర్పాటు చేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. బ్లాక్ ఫంగస్ తో రాష్ట్రంలో ఎక్కడా మరణాలు సంభవించినట్లు సమాచారం లేదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ బ్లాక్ ఫంగస్ చికిత్సలను ఆరోగ్య శ్రీ కింద చేర్చామన్నారు. అదే సమయంలో బ్లాక్ ఫంగస్ నివారణకు అవసరమైన మందులు, ఇంజక్షన్ల కొనుగోలుకు టెండర్లు పిలవాలని సీనియర్ అధికారుల కమిటీ నిర్ణయించిందన్నారు. మధుమేహం తీవ్రంగా ఉన్నవారిలో బ్లాక్ ఫంగస్ వచ్చే అవకాశం ఉందని, సరైన సమయంలో గుర్తిస్తే ఆ వ్యాధిని సులభంగా నివారించొచ్చునని నిపుణులు తెలిపారన్నారు. బ్లాక్ ఫంగస్ పై చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. బ్లాక్ ఫంగస్ గుర్తించిన వెంటనే ప్రైవేటు ఆసుపత్రులు తక్షణమే ప్రభుత్వానికి సమాచారమివ్వాలని ఆదేశించనున్నామన్నారు. ఇందుకుగానూ నోటిఫికేషన్ ను నేడో రేపో జారీచేస్తామన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

3 రోజుల్లో 91 వేల మంది జ్వరపీడుతుల గుర్తింపు

రాష్ట్రంలో మూడు రోజుల నుంచి ఫీవర్ సర్వే సాగుతోందని తెలిపారు. నేటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 91 వేల మంది జ్వరపీడుతులను గుర్తించామన్నారు. జ్వరపీడితులకు టెస్టుల చేయడంతో పాటు హోం ఐసోలేషన్లు కిట్లు ఇస్తామన్నారు. ప్రతి ఒక్క కేసు గురించి క్షుణ్నంగా ఆరా తీస్తున్నామన్నారు. అంబులెన్స్ లు అందుబాటులో పెట్టి, అవసరమైన వారిని ఆసుపత్రుల్లో చేర్చాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు.

గతేడాది మాదిరిగానే వైద్య సిబ్బంది నియామకం...

రాష్ట్ర వ్యాప్తంగా గతేడాది మాదిరిగానే ఈ ఏడాది వైద్య సిబ్బందిని నియమిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. స్పెషలిస్టులను గతేడాది 148 మందిని తీసుకుంటే ఈ ఏడాది 108 మందిని నియమించామన్నారు. జీడీఎంలు గతేడాది 2,524 మందిని తీసుకుంటే ఈ ఏడాది 3,025 మందిని నియమించామన్నారు. స్టాఫ్ నర్సులన 5225 మందిని గతేడాదికి రిక్రూట్ చేసుకుంటే, ఈ ఏడాది 5,493 మందిని తీసుకున్నామన్నారు. ఎఫ్ఎన్ఓ, ఎంఎన్వో లను గతేడాది 4,320 తీసుకుంటే, ఈ ఏడాది 4,144 మందిని నియమించామన్నారు. గతేడాది 17,315 మందిని నియమిస్తే...ఈఏడాది 17,901 మందిని తీసుకున్నామన్నారు. అవసరమైతే ఇంకా తీసుకోవాలని కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించామన్నారు. గడిచిన ఏడాది కాలంలో 9,700 మందిని శాశ్వత ప్రాతిపదికన నియమించామన్నారు. రాష్ట్రంలో స్పెషలిస్టు వైద్యుల కొరత లేదన్నారు. 2068 పీజీ విద్యార్థులను, 2467 మంది హౌస్ సర్జన్లను, 676 మంది ఎంబీబీఎస్ విద్యార్థులను, 2061 నర్సింగ్ విద్యార్థులను, 381 డెంటల్ విద్యార్థులను కొవిడ్ సేవలకు వినియోగించాలని నిర్ణయించామన్నారు.

గమనిక : ఫొటోలు ఉన్నాయి...తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్
- చిన్నారుల పేరున రూ.10 లక్షల చొప్పున ఫిక్స్ డ్ డిపాజిట్
- నెల నెలా వడ్డీ చెల్లింపులు...
- 25 ఏళ్ల తరవాత వారిష్ట ప్రకారమే వినియోగించుకునేలా ఉత్తర్వులు జారీచేయాలన్న సీఎం జగన్మోహన్ రెడ్డి
- రాష్ట్రంలో సత్ఫలితాలిస్తున్న కర్ఫ్యూ
- కొన్ని జిల్లాల్లో కరోనా కేసులు తగ్గుముఖమే ఇందుకు నిదర్శనం
- బ్లాక్ ఫంగస్ కు ఆరోగ్య శ్రీ కింద చికిత్సలు : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి

అమరావతి, మే 17 : కరోనాతో మృతి చెందిన వారి పిల్లలకు అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన ప్రతి చిన్నారి పేరున రూ.10 లక్షల చొప్పున ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. రాష్ట్రంలో విధించిన కర్ఫ్యూ సత్ఫలితాలిస్తోందని, కొన్ని జిల్లాల్లో కరోనా కేసులు తగ్గుముఖం పట్టడమే దీనికి నిదర్శమని తెలిపారు. రాబోయే రెండు మూడు రోజుల్లో రోజుకు 50 వేల మందికి టెలీ మెడిసిన్ కాల్ సెంటర్ ద్వారా వైద్య సేవలందించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన 24 గంటల్లో 73,749 కరోనా టెస్టులు నిర్వహించగా, 18,561 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని, 109 మంది మృతి చెందారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,421 ఐసీయూ బెడ్లు, ఉండగా, వాటిలో 6,058 రోగులతో నిండి ఉన్నాయన్నారు. ఆక్సిజన్ బెడ్లు 23,393 ఉండగా, 22,960 బెడ్లు రోగులతో నిండి ఉన్నాయన్నారు. గడిచిన 24 గంటల్లో 4,551 మంది డిశ్చార్జి కాగా, 6,884 మంది కరోనాతో పలు ఆసుపత్రుల్లో చేరారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కొవిడ్ కేర్ సెంటర్లలో 17,340 మంది వైద్య సేవలు పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాసుపత్రులకు 22,882 రెమిడెసివిర్ ఇంజక్షన్లు అందజేశామన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు 19,746 ఇంజక్షన్లు సరఫరా చేశామన్నారు. గడిచిన 24 గంటల్లో 600 టన్నుల ఆక్సిజన్ ను రాష్ట్ర అవసరాలకు వినియోగించామన్నారు. ఆక్సిజన్ వృథా నివారణకు నేవీ బృందాలు చేసిన కృషిని అభినందిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. పాజిటివ్ వచ్చిన కేసులకు వెంటనే ఎన్ఎంఎన్ లు అందిస్తున్నామన్నారు. నెగిటివ్, పాజిటివ్ రిపోర్టులను తక్షణమే అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కరోనా ఫలితాలనను త్వరగా అందించడానికి వార్డు, గ్రామ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను వినియోగించుకుంటున్నామన్నారు. కొవిడ్ కేర్ సెంటర్లలో ప్రస్తుతం 17,400 బెడ్లు ఉన్నాయని, వారాంతానికి 20 వేలు దాటుతాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 సెంటర్లలో శుక్రవారం, శనివారాల్లో మరిన్ని బెడ్లు రానున్నాయన్నారు.

50 వేల మందికిపైగా టెలీ సేవలు అందించే దిశగా చర్యలు...

రాష్ట్ర వ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 104 కాల్ సెంటర్ కు 12,926 ఫోన్లు రాగా, వివిధ సమాచారాల కోసం 5,351 కాల్స్ వచ్చాయన్నారు. టెస్టులకు 2,790, అడ్మిషన్లకు 2,590, టెస్టు రిజల్ట్ కు 1,720 ఫోన్లు వచ్చాయన్నారు. టెలీ మెడిసిన్ కాల్ సెంటర్ ద్వారా 3991 మంది వైద్యులు హోం ఐసోలేషన్లో ఉన్న24,375వేల మందికిపైగా కరోనా బాధితులకు ఫోన్ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారన్నారు. ముఖ్యంగా హోం ఐసోలేషన్లలో ఉన్నవారిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు, రోజుకు 9 వేల నుంచి 24 వేల వరకూ ఫోన్ కాల్స్ చేసే సంఖ్య పెరిగిందన్నారు. రాబోయే రెండు మూడు రోజుల్లో టెలీ మెడిసిన్ కాల్ సెంటర్ ద్వారా రోజుకు 50 వేల మందికి ఫోన్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొత్తంగా చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా పాజిటివ్ కేసులు 2,10,436 ఉండగా, 38,492 మంది ఆసుపత్రుల్లో, 17, 417 మంది కొవడ్ కేర్ సెంటర్లలో, 1,54,527 మంది హోం ఐసోలేషన్లో వైద్యం సేవలు పొందుతున్నారన్నారు.

కర్ఫ్యూతో కేసులు తగ్గుముఖం...

కరోనా కేసుల పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విధించిన కర్ఫ్యూను ఈ నెలాఖరు వరకూ పెంచుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారన్నారు. కరోనా నియంత్రణకు విధించిన కర్ఫ్యూ సత్ఫలితాలు ఇస్తోందన్నారు. కొన్ని జిల్లాల్లో కేసులు తక్కువ సంఖ్యలో నమోదయ్యారన్నారు. ఈనెల 31వ తేదీ వరకూ కర్ఫ్యూ పెంచుతూ తీసుకున్న నిర్ణయం వల్ల కేసులు మరింత తగ్గుముఖం పట్టడం ఖాయమన్నారు.

అనాథ పిల్లలకు అండగా...

కరోనా కారణంగా మృతిచెందిన వారి పిల్లలకు అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు మృతి చెంది అనాథలుగా మారిన చిన్నారుల పేరున రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షలను ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఫిక్స్ డ్ డిపాజిట్ మీద వచ్చే వడ్డీని అనాథ పిల్లలకు 25 ఏళ్లు వచ్చే వరకూ అందజేయనున్నామన్నారు. ఆ తరవాత ఫిక్స్ డ్ డిపాజిట్ ను వారి అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు నేడో రేపో ఉత్వర్లు జారీచేయనున్నామన్నారు.

ఆరోగ్య శ్రీ కింద బ్లాక్ ఫంగస్ చిక్సితలు...

రాష్ట్రంలో 9 బ్లాక్ ఫంగస్ కేసులు నమోదయ్యాయని ఆయన తెలిపారు. బ్లాక్ ఫంగస్ చికిత్సను ఆరోగ్యశ్రీ పథకం తీసుకొస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతి టీచింగ్ ఆసుపత్రుల్లో బ్లాక్ ఫంగస్ వైద్య సేవలు అందిచేలా ఏర్పాటు చేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. బ్లాక్ ఫంగస్ తో రాష్ట్రంలో ఎక్కడా మరణాలు సంభవించినట్లు సమాచారం లేదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ బ్లాక్ ఫంగస్ చికిత్సలను ఆరోగ్య శ్రీ కింద చేర్చామన్నారు. అదే సమయంలో బ్లాక్ ఫంగస్ నివారణకు అవసరమైన మందులు, ఇంజక్షన్ల కొనుగోలుకు టెండర్లు పిలవాలని సీనియర్ అధికారుల కమిటీ నిర్ణయించిందన్నారు. మధుమేహం తీవ్రంగా ఉన్నవారిలో బ్లాక్ ఫంగస్ వచ్చే అవకాశం ఉందని, సరైన సమయంలో గుర్తిస్తే ఆ వ్యాధిని సులభంగా నివారించొచ్చునని నిపుణులు తెలిపారన్నారు. బ్లాక్ ఫంగస్ పై చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. బ్లాక్ ఫంగస్ గుర్తించిన వెంటనే ప్రైవేటు ఆసుపత్రులు తక్షణమే ప్రభుత్వానికి సమాచారమివ్వాలని ఆదేశించనున్నామన్నారు. ఇందుకుగానూ నోటిఫికేషన్ ను నేడో రేపో జారీచేస్తామన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

3 రోజుల్లో 91 వేల మంది జ్వరపీడుతుల గుర్తింపు

రాష్ట్రంలో మూడు రోజుల నుంచి ఫీవర్ సర్వే సాగుతోందని తెలిపారు. నేటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 91 వేల మంది జ్వరపీడుతులను గుర్తించామన్నారు. జ్వరపీడితులకు టెస్టుల చేయడంతో పాటు హోం ఐసోలేషన్లు కిట్లు ఇస్తామన్నారు. ప్రతి ఒక్క కేసు గురించి క్షుణ్నంగా ఆరా తీస్తున్నామన్నారు. అంబులెన్స్ లు అందుబాటులో పెట్టి, అవసరమైన వారిని ఆసుపత్రుల్లో చేర్చాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు.

గతేడాది మాదిరిగానే వైద్య సిబ్బంది నియామకం...

రాష్ట్ర వ్యాప్తంగా గతేడాది మాదిరిగానే ఈ ఏడాది వైద్య సిబ్బందిని నియమిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. స్పెషలిస్టులను గతేడాది 148 మందిని తీసుకుంటే ఈ ఏడాది 108 మందిని నియమించామన్నారు. జీడీఎంలు గతేడాది 2,524 మందిని తీసుకుంటే ఈ ఏడాది 3,025 మందిని నియమించామన్నారు. స్టాఫ్ నర్సులన 5225 మందిని గతేడాదికి రిక్రూట్ చేసుకుంటే, ఈ ఏడాది 5,493 మందిని తీసుకున్నామన్నారు. ఎఫ్ఎన్ఓ, ఎంఎన్వో లను గతేడాది 4,320 తీసుకుంటే, ఈ ఏడాది 4,144 మందిని నియమించామన్నారు. గతేడాది 17,315 మందిని నియమిస్తే...ఈఏడాది 17,901 మందిని తీసుకున్నామన్నారు. అవసరమైతే ఇంకా తీసుకోవాలని కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించామన్నారు. గడిచిన ఏడాది కాలంలో 9,700 మందిని శాశ్వత ప్రాతిపదికన నియమించామన్నారు. రాష్ట్రంలో స్పెషలిస్టు వైద్యుల కొరత లేదన్నారు. 2068 పీజీ విద్యార్థులను, 2467 మంది హౌస్ సర్జన్లను, 676 మంది ఎంబీబీఎస్ విద్యార్థులను, 2061 నర్సింగ్ విద్యార్థులను, 381 డెంటల్ విద్యార్థులను కొవిడ్ సేవలకు వినియోగించాలని నిర్ణయించామన్నారు.

# జాబితాలో ఉన్న వారికే వ్యాక్సినేషన్




శ్రీకాకుళంనేటి పత్రిక ప్రజా వార్త :, జాబితాలో ఉన్న వారికే వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె నివాస్ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలతో వ్యాక్సిన్ కు ఏ వ్యక్తులు రావాలి అని ముందుగానే సమాచారం అందిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. ముందుగా సమాచారం అందించిన వ్యక్తులు మాత్రమే వ్యాక్సినేషన్ కు రావాలని, వారి జాబితా మాత్రమే వ్యాక్సినేషన్ కేంద్రంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జాబితాలో లేని వారికి ఆ రోజు వాక్సినేషన్ వేయడం జరగదని తెలిపారు. ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుం దని గుర్తించాలని అయితే వారికి ఇచ్చిన తేదీలలో మాత్రమే వాక్సినేషన్ జరుగుతుందని, ఆ రోజున రావాలని కలెక్టర్ చెప్పారు. ఫీవర్ సర్వే, కరోనా లక్షణాలతో ఉన్న వారిని గూర్చి మాట్లాడుతూ ఫీవర్ సర్వే పక్క జరగాలని అన్నారు. కరోనా లక్షణాలు ఉన్న వారిని తక్షణం గుర్తించి వారి నమూనాలు సేకరించాలని ఆయన ఆదేశించారు. ఇంటివద్ద ఐసోలేషన్ సౌకర్యాలు లేని వారు కోవిడ్ కేర్ కేంద్రాల్లో వచ్చి ఉండవచ్చుని కలెక్టర్ తెలిపారు. కోవిడ్ కేర్ కేంద్రాల్లో మంచి వైద్య సేవలు, వసతి సౌకర్యం, భోజన సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పాత్రుని వలస, సంతబొమ్మాలి కేంద్రాల్లో అనేక బెడ్లు ఖాళీగా ఉన్నాయని ఆయన అన్నారు. ఇంటి వద్ద ఉంటూ మందులు సకాలంలో తీసుకోక పోవడం వలన వ్యాధి తీవ్రత పెంచుకుంటున్నారని, అటు వంటి అవకాశం వారికి ఇవ్వకుండా వారిని కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. మండలాల్లో ఎక్కువ నమూనాలు తీయాలని ఆయన ఆదేశించారు. గత 15 రోజులుగా ఏ ప్రాంతం నుండి తక్కువ నమూనాలు సేకరించినది గుర్తించాలని, అటువంటి మండల సర్వేలియన్స్ అధికారులు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నమూనాలు తీసిన వెంటనే వాటిని పరీక్షలకు పంపించాలని, అందుకు ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. 24 గంటల

# ఈ నెలాఖరు వరకు కర్ఫ్యూ పొడిగింపు

(1వ పేజీ తరువాయి)ఆక్సీజన్ సరఫరా:

రాష్ట్రానికి ప్రస్తుతం 590 మెట్రిక్ టన్నుల కేటాయించగా, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులన్నింటిలో కలిపి రోజూ 590 మెట్రిక్ అన్నుల నుంచి 610 టన్నుల వరకు ఆక్సీజన్‌కు డిమాండ్ ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి రోజూ ఒక ఆక్సీజన్ ఎక్స్‌ప్రెస్ 80 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో జామ్‌నగర్ నుంచి కేటాయించాలని కేంద్రాన్ని కోరుతున్నామని, అదే విధంగా రోజూ కనీసం 130 మెట్రిక్ టన్నుల ఆక్సీజన్‌ను బళ్లారి నుంచి సరఫరా చేసేలా కర్ణాటక ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అధికారులు చెప్పారు.

రాష్ట్రానికి ఇప్పటివరకూ 8 ఐఎస్ఓ కంటైనర్లు రాగా, మరో రెండు కంటైనర్లు కూడా వస్తున్నాయని వారు వెల్లడించారు.

మాస్కులు–ఇంజక్షన్లు:

రాష్ట్రంలో ఇప్పుడు అత్యవసరమైన వాటిలో 7,32,542 ఎన్%--%95 మాస్కలు, 7,55,395 పీపీఈ కిట్లు, 44,11,353 సర్జికల్ మాస్కలతో పాటు, 23,382 రెమిడిసివిర్ ఇంజక్షన్ల స్టాక్ ఉండగా, ఇంకా 8 లక్షల ఇంజక్షన్లు మైలాన్ నుంచి. మరో 50 వేలు రెడ్డీస్ ల్యాబ్ నుంచి సేకరించేందుకు ఆర్డర్ ప్లేస్ చేయడం జరిగిందని అధికారులు వివరించారు.

కోవిడ్ వ్యాక్సిన్లు:

కేంద్రం నుంచి మొత్తం 75,99,960 వ్యాక్సిన్ డోస్‌లు రాగా, వాటిలో కోవీషీల్డ్ 62,60,400 వ్యాక్సిన్లు కాగా, కోవాగ్జిన్ వ్యాక్సిన్లు 13,39,560 అని అధికారులు వెల్లడించారు. ఇక ఈనెల 15వ తేదీ నాటికి రాష్ట్రానికి కోవీషీల్డ్ వ్యాక్సిన్లు 6,90,360 కేటాయించగా, అంత కంటే ఇంకా ఎక్కువగా 8,90,360 డోస్‌లు సేకరించామని వారు తెలిపారు.

మరోవైపు కొవాగ్జిన్ వ్యాక్సిన్ డోస్‌లు 2,27,490 కేటాయించగా, కేవలం 1,25,000 మాత్రమే సరఫరా చేశారని అధికారులు పేర్కొన్నారు.

డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), సీఎస్ ఆదిత్యనాథ్‌దాస్, డీజీపీ గౌతమ్ సవాంగ్, కోవిడ్ కమాండ్ కంట్రోల్ ఛైర్మన్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, కోవిడ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ ఎంటీ కృష్ణబాబు, కుటుంబ సంక్షేమ కమిషనర్ కాటమనేని భాస్కర్, వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి (కోవిడ్ మేనేజ్‌మెంట్, వ్యాక్సినేషన్) ఎం.రవిచంద్ర, 104 కాల్ సెంటర్ ఇంఛార్జ్ ఎ.బాబు, ఆరోగ్యశ్రీ సీఈఓ డాక్టర్ ఎ.మల్లికార్జున్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ వి.విజయరామరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్‌తో పాటు, పలువురు ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

